క్లుప్తంగా

టీచర్ల కొరత తీర్చాలి

చీమకుర్తి: మండలంలోని కేవీ పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీచర్ల కొరత తీర్చాలని సర్పంచ్ బక్కా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు వేమా అశ్వని బుధవారం జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంఈవో జీ సుబ్బయ్యను కలిసి వినతిపత్రం అందించారు. పాఠశాలలో 100 మంది విద్యార్థుల కుగానూ కేవలం ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగించిన ఎస్సై

పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితునికి అప్పగిస్తున్న ఎస్సై నాగరాజు

మద్దిపాడు: వ్యక్తిగత పనుల నిమిత్తం మద్దిపాడు వచ్చి సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు వ్యక్తులకు మద్దిపాడు ఎస్సై నాగరాజు తిరిగి వాటిని అప్పగించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలుకు చెందిన సర్వేపల్లి సుబ్బారావు, తేళ్ల నరేష్ వ్యక్తిగత పనులపై మద్దిపాడు వచ్చి విలువైన సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. ఫోన్లలో విలువైన సమాచారం కూడా ఉండటంతో వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై నాగరాజు ఐటీ కోర్ సిబ్బంది సహాయంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మొబైల్స్‌ను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించారు. బాధితులు ఎస్సై, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

వలంటీర్‌కు నియామక ఉత్తర్వులు

వలంటీర్‌కు నియామక ఉత్తర్వులు అందిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మమ్మ

చీమకుర్తి: పేర్నమిట్ట పరిధిలోని 41వ డివిజన్ సచివాలయం వలంటీర్‌గా యరిచర్ల దీప్తిని నియమిస్తూ స్థానిక కార్పొరేటర్ కత్తినేని మహాలక్ష్మి బుధవారం ఉత్తర్వులు అందించారు. ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుకు దీప్తిని నియమించినట్లు సచివాలయం అడ్మిన్ ఆదిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కత్తినేని భరత్‌రెడ్డి, చెంచురామిరెడ్డి, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లైటింగ్, మైక్ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎంపిక

నూతన కార్యవర్గం

ఒంగోలు మెట్రో: లైటింగ్, మైక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోషియేషన్ ఒంగోలు నూతన కార్యవర్గాన్ని బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఎంపిక చేశారు. సీహెచ్ రమణయ్య, గుంటి సురేష్‌ల ప్యానల్స్ నామినేషన్లు వేయగా, రమణయ్య ప్యానెల్ ఎటువంటి సమాచారం ఇవ్వనందున ఆ ప్యానల్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన అధ్యక్షునిగా గుంటి సురేష్, ప్రధాన కార్యదర్శిగా జాడ మదన్, ఉపాధ్యక్షునిగా ఎస్‌కే కాలేషా, సంయుక్త కార్యదర్శిగా ఆర్. జాన్‌ప్రకాష్, కోశాధికారిగా బుట్టి శ్యామ్, మరికొందరు కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. ఎన్నికల నిర్వహణాధికారులుగా అంగలకుర్తి ప్రసాద్, ఐ.రాంబాబు వ్యవహరించారు

ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- మేయర్ గంగాడ సుజాత పిలుపు

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ భాగ్యలక్ష్మి

ఒంగోలు: జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గంగాడ సుజాత పిలుపునిచ్చారు. వన్ టైం సెటిల్‌మెంట్‌పై స్థానిక 18వ డివిజన్‌లోని చెరువుకొమ్ముపాలెంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారుల ఇళ్ల పట్టాలను రిజిష్టర్ చేసి వారి పేరుతో మంజూరైన పత్రాలను మేయర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ హక్కు పథకం ఎంతో ఉపయోగకరమైనదని తెలిపారు. ప్రభుత్వం అందించిన డీకే పట్టాలతో పాటు గృహ నిర్మాణ సంస్థ ద్వారా రుణం పొంది గృహం నిర్మించుకుని రుణాన్ని చెల్లించలేనివారికి వన్ టైం సెటిల్‌మెంట్ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో రూ.20 వేలు, మున్సిపాలిటీ పరిధిలో రూ.15 వేలు, పంచాయతీ పరిధిలో రూ.10 వేలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. లబ్ధిదారులను ఇప్పటికే గృహ నిర్మాణ సంస్థ గుర్తించినట్లు తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో వారు డబ్బు చెల్లించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ కె.భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటీఎస్‌తో ఇంటిపై సంపూర్ణ హక్కు...

చీమకుర్తి: వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) ద్వారా ప్రభుత్వానికి నగదు చెల్లిస్తే లబ్ధిదారునికి ఇంటిపై సంపూర్ణమైన హక్కు కలుగుతుందని హౌసింగ్ జేసీ విశ్వనాథన్ వివరించారు. మండలంలోని మంచికలపాడు, నాయుడుపాలెం, చీమకుర్తిలోని పలు సచివాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. ఓటీఎస్ పురోగతిపై ఆయా సచివాలయాల పరిధిలోని సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విధించిన గడువులోపు ఓటీఎస్‌ను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో వండర్‌మ్యాన్‌తో పాటు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఓటీఎస్ మెగా మేళాకు సిద్ధం కావాలి...

మద్దిపాడు: ఓటీఎస్ మెగా మేళాకు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని పెదకొత్తపల్లి, సీతారాంపురం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. గతంలో ఇంటి నిర్మాణానికి రుణాలు తీసుకున్న వారు ఎంత రుణాలున్నా.. ఓటీఎస్ పథకంలో కేవలం పది వేల రూపాయలు కడితే ఇంటి స్థలం రిజిస్ట్రేషన్‌తో పాటు రుణ విముక్తి లభిస్తుందన్నారు. జిల్లాలో 25 వేల మంది శనివారం మెగా మేళాలో డబ్బు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించిన నేపథ్యంలో.. మండలంలో ఇప్పటి వరకూ 80 మందితో ఓటీఎస్ పథకంలో డబ్బు కట్టించినట్లు ఆయన తెలిపారు. శనివారం మెగా మేళా నిర్వహిస్తున్న నేపథ్యంలో 25 శాతం.. అంటే 465 మందితో డబ్బు కట్టించాలని అన్నారు. ఈ క్రమంలో ప్రతి సచివాలయం నుంచి 30 మందికి తక్కువ కాకుండా కట్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటీఎస్ పథకం ద్వారా జగనన్న సంపూర్ణ గృహ హక్కు లభిస్తుందని, దాంతో పాటు రిజిస్ట్రేషన్ కూడా ప్రభుత్వమే చేయిస్తుందని వివరించారు. గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తీసుకుని ఇళ్ల నిర్మాణాలు చేసుకున్న వారికి ప్రస్తుతం వారు తీసుకున్న డబ్బుకు సబ్సిడీపోను, మిగిలిన డబ్బు వడ్డీతో సహా 25 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకూ కట్టాల్సి ఉందన్నారు. అటువంటి వారు ఓటీఎస్ ద్వారా కేవలం పది వేల రూపాయలు కడితే సరిపోతుందని, ఇదో మంచి అవకాశమని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారా బ్యాంకులలో కూడా రుణాలు తీసుకోవడానికి అనువుగా ఉండడంతో పాటు భూమిపై పూర్తి హక్కు పొందుతారని తెలిపారు. డ్వాక్రా మహిళలు తమ గ్రూపుల ద్వారా పది వేల రూపాయల రుణం తీసుకుని వెంటనే ఓటీఎస్‌కు డబ్బు చెల్లించడానికి అవకాశం కల్పిస్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలు తదుపరి రుణాలను సులువుగా తీసుకోవడానికి కూడా వీలవుతుందన్నారు. శనివారం నాటికి మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది సమిష్టిగా కృషిచేసి ఓటీఎస్‌లో డబ్బు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని, మెగామేళాలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెదకొత్తపల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు

ఓటీఎస్ పత్రాలను అందిస్తున్న హౌసింగ్ జేసీ విశ్వనాథన్

పాడి రైతులు ఆర్థికంగా ఎదగాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

- జగనన్న పాల వెల్లువలో పురోగతి సాధించాలి
- కలెక్టర్ ప్రవీణ్ కుమార్

ఒంగోలు అర్బన్: పాడి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు జగనన్న పాల వెల్లువ ఉపకరిస్తుందని ఆ మేరకు రైతుల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. స్పందన భవనంలో ఎంపీడీవోలు, మెంటార్లు, రూట్ ఇన్‌చార్జ్‌లు, ఆర్‌బీకే నోడల్ అధికారులు, పశు సంవర్ధక శాఖ సహాయకులతో బుధవారం జగనన్న పాల వెల్లువపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలనే అమూల్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, అమూల్‌కు పాలు పోసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి ముందుగా జిల్లాకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రారంభించారన్నారు. పాడి పశువుల ఆరోగ్యం, వాటి వృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పశు పోషకులకు వివరించాలన్నారు. అమూల్ సంస్థకు పాలు పోయడం వలన వచ్చే లాభాలను, లాభాల్లో ఉన్న సొసైటీల గురించి రైతులకు తెలియజెప్పాలన్నారు. సొసైటీల్లో మరింత మంది రైతులు చేరేలా చూడటంతో పాటు కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, పశు సంవర్ధక శాఖ జేడీ బేబిరాణి, అమూల్ ప్రాజెక్టు నోడల్ అధికారి హనుమంతరావు, జిల్లా సహకార శాఖ అధికారి రాజశేఖర్, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, అమూల్ సంస్థ ప్రతినిధులు, ఏపీడీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

- జేసీ-3 కృష్ణవేణి

అల్లూరు (కొత్తపట్నం): సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జేసీ-3 దాసరి కృష్ణవేణి సూచించారు. మండలంలోని అల్లూరు-1, 2 గ్రామ సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. బయోమెట్రిక్ వేస్తున్నారా, ప్రతిరోజూ సచివాలయానికి వచ్చి విధులు నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. పెండింగ్ అర్జీలను పరిశీలించారు. వన్‌టైం సెటిల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ నెల 26న ఓటీఎస్ మేళా జరుగుతుందని, అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఓటీఎస్ మేళాలో 400 మందితో నగదు చెల్లించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ గురించి వివరించారు. అమూల్ పాల కేంద్రాల్లోనే పాలు పోయాలని, లీటరుకు అదనంగా నగదు చెల్లిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.సుజాత, ఏపీఎం షేక్ రజియాసుల్తాన్ బేగం, ఆర్ఐ సూష్మ, వీవోఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న జేసీ-3 కృష్ణవేణి

పొగాకు రైతులను ఆదుకోవాలి

- అసెంబ్లీలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు రైతులను ఆదుకోవాలని, సుబాబుల్, జామాయిల్ రైతులకు న్యాయం చేయడంలో అలసత్వం చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రసంగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులు ఈ క్రాప్ బుకింగ్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా పరిహారం పొందలేకపోతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో జరిగిన సామాజిక న్యాయం సమీక్షలో ఎమ్మెల్యే టీజేఆర్ మాట్లాడుతూ దళితులను అక్కున చేర్చుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచేందుకు దళితులంతా ఏకమవ్వాలని, దళితుల సంక్షేమాన్ని అడ్డుకోవాలని చూస్తున్న ప్రతిపక్షాల కుట్రలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. దళితులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మేలు జరిగిందని, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మేలు జరుగుతోందని, ఈ విషయాన్ని దళితులంతా గ్రహించాలని ఎమ్మెల్యే టీజేఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా 80 శాతం మంది పేదలకు మేలు జరుగుతోందని వివరించారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

షార్ట్ సర్క్యూట్‌తో బైకు దగ్ధం

దగ్ధమవుతున్న బైకు

నాగులుప్పలపాడు: షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా పొగలు వచ్చి మంటలు వ్యాపించి బైకు దగ్ధమైంది. నాగులుప్పలపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. చదలవాడ గ్రామానికి చెందిన జిలకర కమలాకర్‌రావు బైకుపై నాగులుప్పలపాడు వైపు వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. కమలాకర్ రావు అప్రమత్తమై బైకు నుంచి కిందకు దూకాడు. అనంతరం మంటలు భారీగా వ్యాపించి బైకు పూర్తిగా దగ్ధమైంది.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
ASHOK LEYLAND MITRA 27+1 STR
SCHOOL BUS 2017 MODEL AP27TY9088
Cell : 73373 51804
37-1-4(1), 2nd Floor, Vara Prasad Complex, Trunk Road, ONGOLE.

నేతన్నలూ..అధైర్యపడొద్దు

- దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక

చీరాల టౌన్: భారీ వర్షాలకు మగ్గాల్లో వర్షం నీరు చేరి నష్టపోయిన నేతన్నలు అధైర్యపడొద్దని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలా ఆదుకుంటారని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర భరోసా ఇచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మగ్గాల్లోకి నీరు చేరిన చేనేత కుటుంబాలను బుధవారం హ్యాండ్లూమ్, రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. తోటవారిపాలెం గ్రామంలోని పలు కాలనీల్లోని మగ్గాల్లోకి నీరు చేరి నేతన్నలు ఉపాధికి తీవ్ర ఆటంకంగా మారింది. వర్షం నీరు చేరిన మగ్గాలను పరిశీలించి చేనేత కార్మికులకు భరోసా కల్పించారు. సురేంద్ర మాట్లాడుతూ నష్టం వివరాలను త్వరగా నమోదు చేసి నివేదికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందించి త్వరగానే నేతన్నలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. హ్యాండ్లూమ్ ఏడీవో బాలసుబ్రహ్మణ్యం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

మగ్గాలను పరిశీలిస్తున్న చైర్మన్ సురేంద్ర

అమ్మవారికి సువర్ణమంగళ సూత్రాలు ప్రదానం

అమ్మవారికి సువర్ణ మంగళ సూత్రాలు ప్రదానం చేస్తున్న దంపతులు

ఒంగోలు మెట్రో: మండలంలోని కొప్పోలు గ్రామంలో గల శ్రీ కేశవక్షేత్రంలోని చెన్నకేశవ, ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవారికి బుధవారం సువర్ణ మంగళ సూత్రాలు, సువర్ణదారం ప్రదానం చేశారు. స్థానిక భక్తులు పోతినేని సుబ్బారావు, రాజకుమారి దంపతులు భక్తిశ్రద్ధలతో వాటిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ నిర్వహించారు. విష్వక్సేన పూజ, పంచామృతాభిషేకం, సూత్రాలకు మహా సంప్రోక్షణ చేసి సమర్పించారు. ప్రధాన అర్చకులు పరాంకుశం సమీర్‌కుమార్ పూజా కార్యక్రమాలకు నేతృత్వం వహించగా, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం

ఒంగోలు మెట్రో: పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఒంగోలు మండలం వలేటివారిపాలెం వేంచేసియున్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలోని ఆంజనేయస్వామివారికి బుధవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. తొలుత అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కళ్యాణచక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నేతలు

- మంత్రి బాలినేని సమక్షంలో చేరిక

ఒంగోలు: రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖామాత్యులు శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శంకరశెట్టి రాము (ఆచి రాము), తదితరులు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. నెల్లూరులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, ఒంగోలు సూపర్‌బజార్ చైర్మన్ తాతా బదరీనాథ్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ సైదా, కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ షౌకత్ ఆలీ, వైఎస్సార్ సీపీ నాయకులు సుధాకర్, పుల్లంశెట్టి శ్రీనివాస్, ప్రసాద్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బాలినేనికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆచిరాము తదితరులు

రేపు మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి

ఒంగోలు: దివంగత ఒంగోలు ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 26వ తేదీ నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి పమ్మి భద్రిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు రాంనగర్‌లోని మాగుంట కార్యాలయంలో మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. 9 గంటలకు అభిలాష్ హోటల్ వద్ద ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి, 9.30 గంటలకు రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న విగ్రహానికి, 10 గంటలకు అద్దంకి బస్టాండులోని విగ్రహాన్ని పుష్పమాలలు వేసి నివాళులర్పిస్తారు. మాగుంట అభిమానులు, ప్రజలు పాల్గొనాలని భద్రిరెడ్డి కోరారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

మార్కూరు: మండలంలోని జనార్దన కాలనీలో నివాసం ఉంటున్న కొన్ని కుటుంబాలకు చెందిన కత్తి నరసింహారావు, మానికల అంకమ్మరావు, బ్రహ్మయ్య, కోటయ్య, ఏసుదాసు అనే పిల్లలు ఈ నెల 23వ తేదీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో కాగితాలు, ఇతర వస్తువులు ఏరుకుంటూ బల్లికురవ మండలం వేమవరం వెళ్లారు. వారికి ఎటు వెళ్లాలో తెలియక పోవడంతో వేమవరం సచివాలయం సిబ్బంది వారిని గమనించి వెంటనే బల్లికురవ పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఏఎస్ఐ బాలకృష్ణ, కానిస్టేబుల్ బి. చిన్నరాములు నాయక్‌లు చిన్నారులను పోలీసుస్టేషన్‌కు రప్పించారు. ఎస్ఐ చౌడయ్య చిన్నారుల తల్లిదండ్రుల వివరాలు తెలుసుకొని వారిని స్టేషన్‌కు పిలిపించి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఐసీడీఎస్ సభ్యుల సమక్షంలో పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పి పోయిన పిల్లలను అప్పగించినందుకు పోలీసులకు, సచివాలయం సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో స్పందించి చిన్నారులను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులను ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు.

ఇద్దరు విద్యార్థినులు అదృశ్యం

- పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు
- విద్యార్థినులు రాజమండ్రి వెళ్తున్నట్లు కనుగొన్న పోలీసులు
- అదుపులోకి తీసుకునేందుకు చర్యలు
- నేడు ఒంగోలు తరలించే అవకాశం

ఒంగోలు: పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న సమయంలో బయటకు వచ్చిన ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన బుధవారం స్థానిక ఓ ప్రైవేట్ స్కూల్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఉదయం తన కుమార్తెను స్కూల్ వద్ద దించి బ్యాంకుకు వెళ్లాడు. మధ్యాహ్నం పాఠశాల డీన్ ఫోన్‌చేసి అతని కుమార్తెతో పాటు మరో పదో విద్యార్థిని బయటకు వెళ్లి తిరిగి రాలేదని చెప్పడంతో వారి కోసం తల్లిదండ్రులు గాలించారు. ఉపయోగం లేకపోవడంతో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ స్థానిక వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. తమదైన శైలిలో విచారణ చేపట్టారు. విద్యార్థినులిద్దరూ తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ రైలులో వైజాగ్ వెళ్తున్నట్లు బుధవారం రాత్రి కనుగొన్నారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు రాజమండ్రి జీఆర్పీ పోలీసులకు ఒంగోలు వన్‌టౌన్ సీఐ సుభాషిణి సమాచారం అందించారు. ఆ మేరకు రైలు రాజమండ్రి చేరుకోగానే విద్యార్థినులను అదుపులోకి తీసుకునేందుకు రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ఒంగోలు నుంచి విద్యార్థినుల తల్లిదండ్రులు, వన్‌టౌన్ పోలీసిస్టేషన్ కానిస్టేబుళ్లు కూడా కారులో హుటాహుటిన రాత్రివేళ రాజమండ్రి బయలుదేరి వెళ్లారు. విద్యార్థినులు ఎవరికీ చెప్పకుండా వైజాగ్ ఎందుకు వెళ్తున్నారు.. ఎవరితో వెళ్తున్నారు..? వంటి వివరాలేమీ తెలియరాలేదు. గురువారం ఉదయం విద్యార్థినులను ఒంగోలు తీసుకొచ్చి విచారించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ సుభాషిణి తెలిపారు.

L.P. Adavaya
SECRETARY
GOWTHAMI FOUNDATION
Sri Nagar Colony, 1st Lane,
Kurnool Road, ONGOLE-523 002.
Prakasam Dist., Andhra Pradesh.

మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు AP EAPCET (Engineering)
2021-2022 ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వబడును.

మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో గౌతమి ఫౌండేషన్ వారి గౌతమి కోచింగ్ ఇనిస్టిట్యూట్, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రెమిసెస్, గాయత్రి మందిరం ఎదురు, మంగమూరు డొంక, ఒంగోలు-523002, నందు మైనారిటీ (ముస్లిం, క్రిష్టియన్, సిక్కు, బౌద్ధ, పార్శి మరియు జైన) విద్యార్థినీ, విద్యార్థులకు AP EAPCET (Engineering) 2021-2022 ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించరాదు. మొత్తం సీట్ల సంఖ్య 100 మాత్రమే. శిక్షణా తరగతులు తేది.10-12-2021 నుండి 09-06-2022 వరకు 6 నెలల కాలము రోజుకు 4 గం॥ చొప్పున జరుగును. శిక్షణా కాలంలో విద్యార్థినీ విద్యార్థులకు (స్థానిక/స్థానికేతరులకు) నెలకు రూ.2500/- చొప్పున స్టయిఫండ్ ఇవ్వబడుతుంది. ప్రస్తుతం యం.పి.సి. గ్రూపుతో ఇంటర్మీడియట్ 2వ సం॥ చదువుచున్న విద్యార్థులు/గత సంవత్సరం ఇంటర్మీడియట్‌లో యం.పి.సి.తో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు. ఆసక్తి కలిగిన వారు తేది. 06-12-2021లోపు "www.gowthamifoundation.org/applications/" నందు గల అప్లికేషన్‌ను పూర్తి చేసి gowthamifoundation@gmail.com లేదా గౌతమి ఫౌండేషన్, డో.నెం.33-055-587, శ్రీనర్ కాలనీ 1వ లైను, కర్నూలురోడ్, ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. ఫోన్ 08592-236899 ,08592-232899 నందు అందజేయగలరు.

FREE COACHING for AP EAPCET (Engineering)
2021-2022 FOR MINORITY STUDENTS

Free Coaching for AP EAPCET (Engineering) during 2021-2022 sponsored by Ministry of Minority Affairs, Government of India under Free Coaching and Allied Scheme for Minority Students belonging to Muslims, Christians, Sikhs, Buddhists, Jains & Parsis

Gowthami Coaching institute, Sri Chaitanya Jr.College Premises, Opp.Gayathri Temple, M.M.Donka, Ongole - 523002, Prakasam District which is under Gowthami Foundation is offering free AP EAPCET (Engineering) 2021-2022 Coaching to Minority Students Whose annual Family income ceiling of Rs. 6 Lakhs. Total seats available 100 only. The coaching classes will commence from 10.12.2021 to 09.06.2022 with duration of 6 months (daily 4 Hours). During the coaching period (Non Residential) the students (Local/Outstation) will be paid Rs. 2500/-per month as stipend.

Eligibility: In the academic year 2021-2022 students who are studying M.P.C. 2nd year Intermediate / students who passed intermediate with M.P.C. in the previous year are eligible.

Interested eligible candidates may apply by post or email gowthamifoundation@gmail.com with complete documents including Income certificate. Educational Qualification certificates, Aadhaar Card etc.. Application format is available at "www.gowthamifoundation.org/applications/". Applications may send on or before 06.12.2021 to Gowthami Foundation, D.No.33-055-587, Sri Nagar Colony 1st Lane, Kurnool Road, Ongole - 523002, Prakasam Dt., A.P., Ph. No. 08592-236899, 08592-232899.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నార